

ఈ రోడ్డుకు మోక్షం లేదా..?

కుషాయిగూడ: అభివృద్ధి పనులు చేపట్టే క్రమంలో తవ్వేసిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టడంలో అధికారులు అలసత్వం ప్రదర్శించడంతో నిత్యం స్థానికులు నరకయాతన పడుతున్నారు. చర్లపల్లి డివిజన్ మీఎస్‌రెడ్డినగర్ కాలనీలో స్టామ్ వాటర్ పైప్‌లైన్ చేపట్టే క్రమంలో రోడ్డును తవ్వేశారు. పనులు పూర్తయ్యి రెండు నెలలు కావొస్తున్నా ఆ రోడ్డుకు మరమ్మతులు చేయడం మరిచారు. దీంతో రోడ్డంతా ఎగుడుదిగుడుగా, గుంతలమయంగా మారింది. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లలేని పరిస్థితులు దాపురించాయని స్థానికులు అంటున్నారు. వాహనదారులు సైతం ప్రమాదాల బారిన పడుతున్నారు. శుక్రవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి వర్షం నీరు గుంతల్లో చేరి చెరువులను తలపిస్తున్నాయి. అభివృద్ధి పనుల పేరుతో ప్రజలకు అసౌకర్యం కలిగించడం సరైంది కాదంటున్నారు. ఈ సమస్యపై అధికారులను పలుమార్లు ప్రశ్నించినా రేపు మాపు అంటూ సమాధానం చెబుతున్నారని కాలనీ అధ్యక్షుడు సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బురదమయంగా మారిన రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.



మీఎన్‌రెడ్డినగర్‌లో..

క్లుప్తంగా...

కరెంటు ఉండని ప్రాంతాలు

కుషాయిగూడ: మరమ్మతుల కారణంగా ఏఎస్ రావునగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్లకు శనివారం కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సీహెచ్ అర్చన శుక్రవారం తెలిపారు. 11కేవీ గాయత్రినగర్ ఫీడర్ పరిధిలోని గ్రీన్ హిల్స్‌కాలనీ, పటేల్‌నగర్ అండ్ వెంచర్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మజీద్ ఫీడర్ పరిధిలోని మారుతీనగర్, శ్రామికనగర్, క్రియోటివ్‌నగర్‌లో మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు కరెంటు ఉండదన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

అల్వాల్: లయన్స్ క్లబ్ ఆఫ్ అల్వాల్ శాఖ ఆధ్వర్యంలో శనివారం అల్వాల్ బాలాజీ ఆలయ ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే వైద్య శిబిరంలో జనరల్, దంత పరీక్షలతో పాటు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన వారికి కంటి అద్దాల కూడా పంపిణీ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు



మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు దేవాదాయశాఖ అధికారి రవికుమార్ పర్యవేక్షణలో జరిగింది. 70 రోజుల హుండీ లెక్కింపుతో రూ.4,21,683 ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపులో అర్చకులు ముదుంబై వెంకటరమణాచార్యులు, తులసి రమణాచార్యులు, క్లర్క్ సుధాకర్, మాజీ చైర్మన్లు ఉమేష్‌సింగ్, రాందాస్ సంతోష్, మాజీ సభ్యులు రవీందర్, కన్న తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలి



అధికారులతో సమావేశమైన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

కుషాయిగూడ: పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి సూచించారు. శుక్రవారం ఆమె తన కార్యాలయంలో యూజీడీ, వాటర్ వర్క్స్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డివిజన్‌లో జరుగుతున్న పనుల పురోగతి, చేపట్టాల్సిన పనులపై చర్చించారు.

ఉద్యోగుల భద్రత ఎంతో ముఖ్యం



ఉప్పల్: ఉద్యోగుల సంక్షేమం కోసం జేవీ బిల్డర్స్ ఉచిత బీమా అందిస్తున్నట్లు బిల్డర్స్ ఇన్‌ఫ్రా సీఎండీ వి.జ్యోతి శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ అభివృద్ధి కోసమే కాకుండా సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న తమ ఉద్యోగుల భద్రత ఎంతో ముఖ్యం అన్నారు. కార్యాలయ సిబ్బంది, మార్కెటింగ్ ఉద్యోగులకు కూడా బీమా వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్‌ఎంసీ కార్మికులకు పీఆర్‌సీ ఇప్పించాలి

మల్లాపూర్: జీహెచ్‌ఎంసీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు 30 శాతం పీఆర్‌సీ ఇప్పించాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్సీ కవితకు కాప్రా సర్కిల్ బీఆర్‌ఎస్‌టీయూ అధ్యక్షుడు జి.కుర్మన్న వినతి పత్రం అందజేశారు. పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేసేలా ముఖ్యమంత్రితో మాట్లాడాలని కోరారు. కనీసం వేతనం రూ.26 వేలు, ప్రతి కార్మికుడికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇప్పించే విధంగా కృషి చేయాలన్నారు.

సోషల్ మీడియాలో దుష్ప్రచారంపై ఫిర్యాదు

కుషాయిగూడ: హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా చేస్తున్నట్లు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కోరుతూ శుక్రవారం హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ బ్రాండ్‌ను మంటగలిపే విధంగా వ్యవహరిస్తున్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేగాకుండా కేంద్రమంత్రి సైనిక అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు వస్తున్న వదంతులను ఆయన ఖండించారు. ప్రజలను పక్కదోవ పట్టించేందుకు కుట్ర పన్నుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గోపిశెట్టి స్వామి, రామాంజనేయులు, పెప్పేటి శ్రీనివాస్, ముఖేష్, రమేష్, జూపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేస్తున్న హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్

‘డబుల్’ సర్వేలో అవకతవకలపై విచారణ జరిపించాలి



డీసీతో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ఇటీవల జరిగిన డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల సర్వేలో అవకతవకలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ డిమాండ్ చేశారు. శనివారం పలువురు దరఖాస్తుదారులు సర్కిల్ కార్యాలయం చేరుకొని అధికారులను కలవడానికి ప్రయత్నించడంతో వారు నిరాకరించి పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న కార్పొరేటర్ శ్రవణ్ డీసీ చాంబర్ వద్దకు వెళ్లి నిరసన తెలియజేయడంతో డీసీ రాజు సర్వేలో అవకతవకలు జరిగాయని ఒప్పుకున్నారని అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొని దరఖాస్తుదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశామన్నారు.

ఉప్పల్‌లో నార్కోటిక్ డ్రగ్ పట్టివేత

ఉప్పల్: ఉప్పల్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నార్కోటిక్ డ్రగ్ పెంటాజోసైన్‌ను అక్రమంగా రవాణా చేస్తూ విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేసిన ఘటన గురువారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ వివరాలు ఇలా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు ఉప్పల్ ఎన్‌జీఆర్‌ఐ హనుమాన్ దేవాలయం వద్ద మాటువేసి ఉన్నారు. తార్నాక నుంచి ఉప్పల్ వైపు ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై రావడాన్ని గమనించిన ఆపడానికి ప్రయత్నించగా వారు పారిపోవడానికి ప్రయత్నించారు. వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. యూసూఫ్‌గూడ ప్రాంతానికి చెందిన మహ్మద్ నయిముద్దీన్(37), మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన సలీంద్ర లవన్ కుమార్ యాదవ్(26) నుంచి నార్కోటిక్ డ్రగ్ 28 పెంటాజోన్ ఇంజక్షన్స్, సెల్‌ఫోన్, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి



జోనల్ కమిషనర్ మమతకు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ జితేంద్రనాథ్

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్‌లోని కొన్ని కాలనీ, బస్తీల్లో నిరుపయోగంగా ఉన్న బీటీ, సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమతకు వినతి పత్రం అందజేశారు. స్పందించిన జోనల్ కమిషనర్ మమత రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బొబ్బిలి సురేందర్‌రెడ్డి ఉన్నారు.

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జైళ్లశాఖ స్టాల్



స్టాల్‌ను ప్రారంభిస్తున్న ఐజీలు రాజేష్, మురళీబాబు

కుషాయిగూడ: ఖైదీలు తయారు చేసిన ఉత్పత్తుల స్టాల్‌ను తెలంగాణ జైళ్ల అధికారులు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేశారు. స్టాల్‌ను జైళ్ల శాఖ ఐజీలు వై.రాజేష్, ఎస్.మురళీబాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జైల్ ఉత్పత్తులను ప్రజలకు మరింత చేరువగా చేసేందుకే ఈ స్టాల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖైదీల్లో మార్పు కోసం అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. ఖైదీలతో ఉత్పత్తులను తయారు చేయిస్తూ వారికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తూ వారిలో మానసిక చైతన్యం నింపుతున్నట్లు పేర్కొన్నారు. బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్లతో పాటు ఇతర రద్దీ ప్రాంతాలు, మార్కెట్లలో ఉత్పత్తును ప్రజలకు అందుబాటు ఉంచుతున్నట్లు తెలిపారు. జైళ్లశాఖ డిఐజీ డాక్టర్ డి.శ్రీనివాస్, చర్లపల్లి, చంచల్‌గూడ జైళ్ల పర్యవేక్షణాధికారులు సంతోష్‌రాయ్, శివకుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ రాఘవేంద్రకాలనీలో రూ.30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ ప్రారంభించారు. డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, వీఐ రజనీకాంత్, నాయకులు సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, సంపత్‌రావు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ప్రేమ్‌కుమార్

పార్కు స్థలాన్ని ఆక్రమిస్తే ఊరుకోం..

మిర్జాల్‌గూడ కాలనీవాసుల ఆగ్రహం



మిర్జాల్‌గూడలో కాలనీ పార్కు స్థలం వద్ద ఆందోళన చేస్తున్న అసోషియేషన్ ప్రతినిధులు

గౌతంనగర్: మిర్జాల్‌గూడ కాలనీలో ఉన్న పార్కు స్థలాన్ని కొంతమంది అక్రమదారులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మిర్జాల్‌గూడ చిన్మయ్ మార్గ్ అసోషియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం అసోషియేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున కాలనీ పార్కు స్థలం వద్ద ఆందోళన నిర్వహించారు. కాలనీ ఏర్పడ్డప్పుడు లేఅవుట్‌లో కాలనీ చెందిన పార్కు స్థలమని ఉందన్నారు. గతంలో అక్రమార్కులు స్థలాన్ని కబ్జా చేస్తే న్యాయస్థానం ద్వారా కాలనీ పార్కు స్థలమని, తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. తీర్పు వచ్చిన తర్వాత మల్కాజిగిరి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల ద్వారా పార్కు స్థలంలో ఉన్న అక్రమ కట్టడాలను సైతం కూల్చివేశారని కాలనీ అసోషియేషన్ అధ్యక్షులు సూర్యనారాయణరెడ్డితో పాటు అసోషియేషన్ ప్రతినిధులు రమేష్, జంగాల శ్రీరామ్ యాదవ్ తెలిపారు. కాలనీ స్థలంలో కాలనీవాసులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ నిర్మించి స్థలం చుట్టూ ప్రహరి నిర్మించి ఇవ్వాలని గతంలో జీహెచ్‌ఎంసీ అధికారులకు వినతి పత్రం అందజేశామన్నారు. స్పందించిన అధికారులు ప్రహరీ గోడ నిర్మిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారన్నారు. కాలనీ స్థలం కోసం పోరాటం చేస్తుంటే కొంతమంది ప్రత్యక్షంగా పరోక్షంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. స్థలంపై కన్నేస్తే న్యాయపరంగా పోరాడతామని హెచ్చరించారు.

చురుగ్గా ఎన్నికలకు ఏర్పాట్లు

అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య



రామంతాపూర్: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ సేకరణ కేంద్రాన్ని శుక్రవారం అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఏసీపీ నరేష్‌రెడ్డి, సీఐ ఆర్.గోవింద్‌రెడ్డి, ఉప్పల్ డీసీ శ్రీనివాస్, తహసీల్దార్ వెంకట నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత తప్పనిసరి



మౌలాలి: మౌలాలి డివిజన్ పరిధిలోని సంతోషి మాత దేవాలయం వద్ద పైపులైన్ అభివృద్ధి పనులను శుక్రవారం కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలతో డబుల్ ఇళ్లను కబ్జా చేస్తాం



బాధితులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

- పేదలకు ఇళ్లు కేటాయించకుండా మోసం చేసింది
- ప్రభుత్వంతో పోరాడి బాధితులకు అండగా ఉంటా
- హెచ్చరించిన మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

కుషాయిగూడ: డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో జరిగిన అన్యాయం, అవకతవకలపై ప్రభుత్వం నోరువిప్పకుంటే మార్చ్ నిర్వహించి.. ఇళ్లులేని నిరుపేదలతో కలిసి డబుల్‌బెడ్ రూం ఇళ్లను కబ్జా చేస్తామని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ హెచ్చరించారు. డబుల్‌బెడ్ రూం ఇళ్లు దక్కని పేదలతో కలిసి ఆయన చర్లపల్లిలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. అర్హులైన లబ్ధిదారులందరికీ న్యాయం జరిగే వరకు ప్రభుత్వంతో పోరాడి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నిరుపేదలైన స్థానికులకు ఇళ్లు కేటాయించకుండా ప్రభుత్వం మోసం చేసిందన్నారు. స్థానికుల నోట్లో మట్టికొట్టి స్థానికేతరులకు ఇళ్లు కేటాయించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తే దాటవేసే ధోరణిలో మాట్లాడుతున్నారన్నారు. ప్రజలు కట్టిన పన్ను, ప్రజాధనంతో నిర్మించిన డబుల్‌బెడ్ రూం ఇళ్లను లూటీ చేసే అధికారం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. జరిగిన అన్యాయంపై చివరిసారిగా కలెక్టర్‌తో మాట్లాడి 48 గంటల్లో తమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ప్రభుత్వం దిగిరాకపోతే మార్చ్ నిర్వహించి ఇళ్లు రాని పేదలతోనే డబుల్ ఇళ్లను కబ్జా చేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ పార్టీ అధ్యక్షుడు నాదం, నాయకులు కొమ్ము నర్సింగ్‌రావు, లక్ష్మణ్‌గౌడ్, వెంకులు, ఏజాజ్, నాగమణి, చంద్రకళ, రామకృష్ణ, రాంబాబు, మహిపాల్‌రెడ్డి, వెంకటేష్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

హబ్సిగూడ: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఎంతో అండగా నిలుస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. హబ్సిగూడలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి చేతులమీదుగా శుక్రవారం చెక్కులను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్, వేముల సంతోష్‌రెడ్డి, గుడి మధుసూదన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, చిన్నా, శ్రీధర్, మోహన్, రాజు, మల్లేష్ పాల్గొన్నారు.



సిద్ధి వినాయక నమో నమః



ఉప్పల్ సత్యానగర్ కమ్యూనిటీ హాల్‌లో మాజీ కార్పొరేటర్ పోగుల సుగుణ



విఘ్నేశ్వరుడి పాటల సీడీని ఆవిష్కరిస్తున్న మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి



గోకుల్‌నగర్‌లో వినాయక మండపం



బోడుప్పల్ నార్త్ బాలాజీహిల్స్ ఫేస్-1లో గణపతి హోమంలో భూక్యా సుమన్ నాయక్



ఉప్పల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



ఉప్పల్ బుడగ జంగాల కాలనీలో కార్పొరేటర రజిత పరమేశ్వర్‌రెడ్డి



రామంతాపూర్ శారదానగర్ కాలనీలోని మండపంలో పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



మల్లాపూర్ ఎన్ఎఫ్‌సీ కాలనీలో పూజల్లో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



మల్లాపూర్ నెహ్రూనగర్‌లో పూజల్లో బండారి లక్ష్మారెడ్డి



సంతోష్‌నగర్‌లోని గ్రీన్‌గోల్డ్ అపార్ట్‌మెంట్‌లో పూజలు చేస్తున్న రాజు, లక్ష్మీ దంపతులు



మిర్జాల్‌గూడలోని జైగణేష్ అసోషియేషన్ ఆధ్వర్యంలో..



సత్యరాఘవేంద్రకాలనీలో నందికంటి శ్రీధర్



వేంకటేశ్వరనగర్‌లో అన్నదానం



ఆనంద్‌బాగ్ లక్ష్మీ వేంకటేశ్వర దేవస్థానం



జవహర్‌నగర్‌లో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్